



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 308 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 10 జూలై 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :308 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 10 JULY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## హెచ్ఐవీ కట్టడికి కొత్త వ్యాక్సిన్... ప్రయోగాల్లో అద్భుత ఫలితాలు!

- హెచ్ఐవీ వ్యాక్సిన్ అభివృద్ధిలో కీలక ముందడుగు
- జంతువులపై జరిపిన ప్రయోగాల్లో అద్భుత ఫలితాలు
- వైరస్‌ను ఎదుర్కొనే శక్తివంతమైన యాంటీబాడీల ఉత్పత్తి
- మనుషులపై క్లినికల్ ట్రయల్స్ దశకు చేరుకున్న పరిశోధనలు

పెన్ పవర్ డెస్క్: హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వ్యాక్సిన్ దిశగా శాస్త్రవేత్తలు కీలక పురోగతి సాధించారు. ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేసిన ఒక కొత్త వ్యాక్సిన్, కోతుల వంటి ప్రైమేట్లపై జరిపిన పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది.

- మిగతా 2లో



## ‘ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు’..

### ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్



- మెల్‌బోర్న్‌లో భారతీయుల సభలో ప్రశంసలు
- భారత్‌తో బంధం మరింత బలపడిందన్న వ్యాఖ్యలు
- 2023 అహ్మదాబాద్ పర్యటనను గుర్తు చేసిన ఆల్బనీస్
- క్లిష్ట పరిస్థితుల్లో ముందు స్పందించేది భారతీయులేనని కితాబు
- భారతీయుల వల్ల ఆస్ట్రేలియా బలమైన దేశంగా మారిందని వ్యాఖ్య

- మిగతా 2లో



## ధాన్యం కొనుగోలులో రికార్డు సృష్టించాం

- రైతులు, రైస్ మిల్లర్లతో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సెమినార్
- రెండో ఏడాది 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్న మనోహర్
- 95 శాతం చెల్లింపులను 24 గంటల్లో పూర్తి చేశామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి కావడంతో విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు, రైస్ మిల్లర్లతో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో ధాన్యం కొనుగోలులో వినూత్న సంస్కరణలు

- మిగతా 2లో




నంద్యాల జిల్లాలో దశాబ్దాలుగా నలుగుతున్న క్లిష్టమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పర్యటనలోనే తక్షణ పరిష్కారం చూపారు. బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామానికి చెందిన 897 మంది రైతుల 2,074 ఎకరాల భూములను నిషేధిత 22ఏ జాబితా నుంచి విముక్తి కల్పించారు. కేవలం హామీ ఇవ్వడమే కాకుండా, బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయంలోనే అధికారుల సమక్షంలో మొత్తం ప్రక్రియను దగ్గరుండి పూర్తి చేయించి, రైతులకు విముక్తి పత్రాలను అందజేశారు. గురువారం నంద్యాల జిల్లాలో పర్యటించిన సీఎం, ‘మీ భూమి–మీ హక్కు’ కార్యక్రమంలో భాగంగా ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.

- మిగతా 2లో

### ఏపీలో కారుణ్య మరణంపై స్పష్టత..

## అమల్లోకి కొత్త నిబంధనలు

- కారుణ్య మరణంపై మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిబంధనలు
- ‘లివింగ్ విల్’ ద్వారా చికిత్సపై ముందుగానే నిర్ణయం తీసుకునే అవకాశం
- రెండు దశల మెడికల్ బోర్డుల పరిశీలన తర్వాతే అమలుకు అనుమతి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో నిష్క్రియాత్మక కారుణ్య మరణం (ప్యాసివ్ యూథనేషియా) అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. కోలుకునే అవకాశం లేని వ్యాధులతో బాధపడుతున్న రోగులకు జీవనాధార

- మిగతా 2లో



### ఇది నా ఆత్మగౌరవం మీద దాడి... ప్రాణం ఉన్నంతవరకు

## ప్రకాశ్ రెడ్డిని వెంటాడుతూనే ఉంటా

- వైసీపీ నేత తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తీవ్రస్థాయిలో ధ్వజం
- ఇది తన ఆత్మగౌరవానికి, ప్రకాశ్ రెడ్డి అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధమని వ్యాఖ్య
- ప్రకాశ్ రెడ్డి సోదరుడిని కటకటాల వెనక్కి పంపే వరకు పోరాటం ఆగదని హెచ్చరిక
- తనపై చేసిన ఆరోపణలను గురువారం లోపు నిరూపించాలని ప్రకాశ్ రెడ్డికి సవాల్
- తోపుదుర్తి కుటుంబ చరిత్రపై, వారి ఆర్థిక లావాదేవీలపై సంచలన ఆరోపణలు

- మిగతా 2లో






## విశాఖలో కియాఎక్స్‌పోర్ట్ సెంటర్, శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ యూనిట్..

### కొరియాలో లోకేశ్ కీలక భేటీలు

- దక్షిణ కొరియా పర్యటనలో మంత్రి నారా లోకేశ్
- శ్రీసిటీలో యూనిట్ ఏర్పాటు చేయాలని సునిక్ సిస్టమ్స్‌కు విజ్ఞప్తి
- ఏపీలో ఈవీ హబ్, విశాఖలో ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కియాకు ప్రతిపాదన
- కొరియా ఉపమంత్రితో భేటీ.. ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్ ఏర్పాటుకు విజ్ఞప్తి

- మిగతా 2లో

## పోక్సో కేసు: బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

- దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని హైకోర్టు ఆదేశం
- 45 రోజులకు పైగా జైల్లో ఉన్న బండి భగీరథ్
- త్వరలో చార్జిషీట్ దాఖలు చేయనున్న పోలీసులు



పెన్ పవర్ డెస్క్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పోక్సో చట్టం కింద నమోదైన కేసులో అతడికి గురువారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు

- మిగతా 2లో

## రాజ్యసభ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు రవిచంద్ర

- ఫ్లోర్ లీడర్‌గా ముగిసిన సురేశ్ రెడ్డి పదవీకాలం
- ఆ స్థానంలో రవిచంద్రను నియమించిన కేసీఆర్
- కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మున్నూరు కాపు సంఘం

పెన్ పవర్ డెస్క్:రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న సురేశ్ రెడ్డి పదవీకాలం ముగియడంతో, ఆయన స్థానంలో ప్రస్తుత డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నియమించారు. పార్టీ కోసం వద్దిరాజు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

## బీజేపీకి చెక్ పెట్టేందుకే పీకే ప్లాన్

తెరవెనుక ఉంటూ గొప్ప పొలిటికల్ స్ట్రాటజిస్టుగా పేరు తెచ్చుకున్న ప్రశాంత్ కిషోర్ జనసురాజ్ పార్టీ పెట్టి పెద్దగా సక్సెస్ కాలేదు. కానీ ఆయన గత ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ ఇప్పుడు తానే స్వయంగా ప్రత్యక్ష ఎన్నికల గోదాలోకి దూకారు. ఆయన స్థాపించిన జన సూరాజ్ పార్టీ కోర్ కమిటీ నిర్ణయం ప్రకారం.. బీహార్‌లోని అత్యంత హై-ప్రొఫైల్ అసెంబ్లీ స్థానమైన బాంకీపూర్ ఉపఎన్నికలో ప్రశాంత్ కిషోర్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై, ఇటీవల రాజ్యసభకు వెళ్లిన సీనియర్ నేత నితిన్ నబీన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి జూలై 30, 2026 న ఉపఎన్నిక జరగనుంది. గత ఏడాది జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా పోటీ చేయడానికి వెనుకడుగు వేసిన పీకే.. ఇప్పుడు ఏకంగా బీజేపీకి కంచుకోట లాంటి స్థానంలో పోటీకి దిగడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ప్రశాంత్ కిషోర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద రాజకీయ అనివార్యత దాగి ఉంది. గత 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ అంచనాలతో 238 స్థానాల్లో పోటీ చేసిన జన సూరాజ్ పార్టీ.. ఒక్క సీటులో కూడా గెలవలేక పూర్తిగా చాపచుట్టేసింది. ఈ ఘోర పరాజయం వల్ల పీకే సృష్టించిన పొలిటికల్ హైప్ ఒక్కసారిగా కరిగిపోయింది. పార్టీ ఉనికిని కాపాడుకోవాలన్నా, కేడర్‌లో తిరిగి ఉత్సాహం నింపాలన్నా తానే స్వయంగా యుద్ధరంగంలోకి రావాలని పీకే భావించారు. అందుకే, తదుపరి సార్వత్రిక పోరు దాకా ఆగకుండా, ఈ ఉపఎన్నికను తన రాజకీయ భవితవ్యానికి ఒక యాసిడ్ టెస్ట్ గా మార్చుకున్నారు. 1990ల కాలం నుండి గతంలో పట్నా వెస్ట్ గా ఉన్న ఈ నియోజకవర్గం బీజేపీకి అల్ట్రా-సేఫ్ సీటు. నితిన్ నబీన్ ఇక్కడి నుండి వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పట్నా నగర పరిధిలోని అత్యంత ధనిక, విద్యావంతులైన ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో కమలం జెండాను కాదని వేరే పార్టీ గెలవడం దాదాపు అసాధ్యమనే టాక్ ఉందిఅయితే, ఇంతటి కఠినమైన నియోజకవర్గాన్ని పీకే ఎంచుకోవడం వెనుక కూడా ఒక స్ట్రాటజిస్ట్ మైండ్ దాగి ఉంది. బాంకీపూర్‌లో బీహార్‌లోనే అత్యధికంగా అక్షరాస్యత రేటు ఉంది. ఇక్కడి ఓటర్లు కుల సమీకరణాల కంటే అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, విద్యార్హతలు చూసి ఓటు వేస్తారనే నమ్మకం పీకేకు ఉంది. బాంకీపూర్ ప్రజలు బీహార్‌లోనే అత్యంత చైతన్యవంతులు.. సరైన ప్రత్యామ్నాయం దొరికితే వారు మార్పు కోరుకుంటారు అని పీకే ఓటర్లను నేరుగా ఆకర్షిస్తున్నారు. పైగా, ఈ ఎన్నికను బీహార్ సీఎం సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ఆర్నెల్ల పాలనపై ఒక రెఫరెండం గా ఆయన అభివర్ణిస్తున్నారు. ఒకవేళ ఇక్కడ ఓడిపోయినా బీజేపీ కోటలో గట్టి ఫైట్ ఇచ్చాం అని చెప్పుకోవచ్చు, పొరపాటున గెలిస్తే మాత్రం బీహార్ రాజకీయాల్లో జన సూరాజ్ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందిప్రస్తుత గెలుపు అవకాశాలను అంచనా వేస్తే.. పీకేకు ఇది అత్యంత భారీ రిస్క్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్షేత్రస్థాయిలో బీజేపీ ఓటు బ్యాంక్ ఇక్కడ చాలా పటిష్టంగా ఉంది. పీకే రాకతో కాంగ్రెస్ నాయకుడు రిషి మిశ్రా లాంటి వారు మద్దతు ప్రకటిస్తున్నప్పటికీ.. అధికారిక ప్రతిపక్షమైన ఆర్జేడీ - కాంగ్రెస్ కూటమి మహాగఠ్‌బంధన్ ఇక్కడ సొంత అభ్యర్థిని నిలబెడితే ఓట్లు చీలిపోయి బీజేపీకి మరింత లాభం చేకూరుతుంది. పైగా బీహార్ మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా పెట్టిన జన్శక్తి జనతా దళ్ తరఫున సామాజిక కార్యకర్త వీణా మాన్వి ని బరిలోకి దించడం కమలదళానికి రూట్ క్లియర్ చేస్తోంది.ఆగస్టు 3న వచ్చే ఫలితాల్లో పీకే గనుక ఇక్కడ డిపాజిట్ కోల్పోతే.. కేవలం ఢిల్లీ ఏసీ రూముల్లో కూర్చుని స్క్రిప్టులు రాసే కార్పొరేట్ స్ట్రాటజిస్టే తప్ప, గ్రౌండ్ లెవెల్ లీడర్ కాదంటూ ప్రత్యర్థులు ఆయన్ను రాజకీయంగా సమాధి చేసే ప్రమాదం ఉంది. అలా కాకుండా బీజేపీ మెజారిటీని భారీగా తగ్గించినా, లేదా అద్భుతం జరిగి గెలిచినా.. 2025 పరాభవానికి పీకే సరైన రివెంజ్ తీర్చుకున్నట్లవుతుంది. ఈ చావో రేవో పోరాటంలో పీకే మైండ్ గేమ్ గెలుస్తుందా, లేక కమలం కోట నిలుస్తుందా అనేది బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు అత్యంత ఉత్కంఠ రేపుతోంది.

## హెచ్ఐవీ కట్టడికి కొత్త వ్యాక్సిన్... ప్రయోగాల్లో అద్భుత ఫలితాలు!

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యాక్సిన్ ద్వారా అత్యంత శక్తివంతమైన, విస్తృత స్థాయిలో పనిచేసే యాంటీబాడీలు ఉత్పత్తి అయినట్లు పరిశోధకులు తెలిపారు. ఈ ఫలితాలు ప్రఖ్యాత 'నేచర్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.ఈ వ్యాక్సిన్‌ను లా జొల్లా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇమ్యునాలజీ, స్క్రిప్స్ రీసెర్చ్, మరియు ఇంటర్నేషనల్ ఎయిడ్స్ వ్యాక్సిన్ ఇనిషియేటివ్ సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఇది నేరుగా వైరస్‌పై దాడి చేసే బదులు, మన రోగనిరోధక వ్యవస్థలోని 'బి' కణాలకు దశలవారీగా శిక్షణ ఇస్తుంది. దీనివల్ల, నిరంతరం రూపాంతరం చెందే హెచ్ఐవీలోని అనేక రకాలను గుర్తించి, నిర్వీర్యం చేయగల శక్తివంతమైన యాంటీబాడీలు తయారవుతాయి.హెచ్ఐవీ తన రూపాన్ని మార్చుకుంటూ, రక్షణ కవచాలను ఏర్పరచుకోవడం వల్ల ఇప్పటివరకు వ్యాక్సిన్ అభివృద్ధి చేయడం సవాలుగా మారింది. అయితే, ఈ కొత్త విధానం ఆ అడ్డంకులను అధిగమించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. జంతువులపై ఇంతటి సానుకూల ఫలితాలు రావడం ఇదే మొదటిసారని వారు పేర్కొన్నారు.ఈ ప్రయోగాల విజయంతో, ఇదే తరహా వ్యూహాలతో మానవులపై క్లినికల్ ట్రయల్స్ కూడా ప్రారంభమయ్యాయి. అయితే, మనుషుల్లో దీని భద్రత, సమర్థతపై పూర్తిస్థాయి డేటా రావడానికి మరికొంత సమయం పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం హెచ్ఐవీని నియంత్రించడానికి సమర్థవంతమైన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా కొత్త ఇన్ఫెక్షన్లను అరికట్టాలంటే వ్యాక్సిన్ కీలకం. ఈ పరిశోధన ఆ దిశగా పడిన ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

## ధాన్యం కొనుగోలులో రికార్డు సృష్టించాం

- మొదటి పేజి తరువాయి

తెచ్చామన్నారు.గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలో ఏకంగా 74 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించి రికార్డు సృష్టించిందన్నారు. రూ. 31 వేల కోట్ల విలువైన ధాన్యానికి సంబంధించి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే పూర్తి చేశామని తెలిపారు. ఏపీ తెచ్చిన '10 శాతం బ్రోకెన్ రైస్' విధానాన్ని కేంద్రం కూడా గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయనుందని చెప్పారు. క్యూఆర్ కోడ్, వాట్సాప్ బుకింగ్, మాయిశ్చర్ మీటర్ల ద్వారా కొనుగోళ్లలో పారదర్శకత పెంచామని, రానున్న సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా రైతులను సన్నద్ధం చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# 22ఏ సంకెళ్లు తెంచిన చంద్రబాబు ప్రభుత్వం... గుటుపల్లి రైతుల ఆనందం

అక్కడికక్కడే పరిష్కారం

ఈ ఏడాది మార్చి 9న డోన్ పర్యటనలో గుటుపల్లి రైతులు తమ భూములను గత ప్రభుత్వం అన్యాయంగా 22ఏ జాబితాలో చేర్చిందని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చారు. ఆ వినతిని గుర్తుంచుకున్న ముఖ్యమంత్రి, గురువారం బనగానపల్లె పర్యటనలో ఆ రైతులను ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించారు.

సమస్య పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో చర్యలు పూర్తయ్యాయని, జిల్లా స్థాయిలో ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని జిల్లా రిజిస్ట్రార్‌ను ప్రశ్నించారు. కలెక్టర్ నుంచి అధికారిక ఉత్తర్వులు అందనందున ఆన్‌లైన్ ప్రక్రియ మొదలు కాలేదని రిజిస్ట్రార్ చెప్పడంతో, సీఎం అక్కడికక్కడే కలెక్టర్‌తో మాట్లాడి ఉత్తర్వులను రిజిస్ట్రార్‌కు అందజేశారు. "త్వరలోనే పూర్తి చేస్తాం" అని అధికారి చెప్పగా, "త్వరలో కాదు, ఇప్పుడే పూర్తి చేయండి" అని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు వెంటనే రంగంలోకి దిగి, గుటుపల్లికి చెందిన 2,074 ఎకరాలను 22ఏ జాబితా నుంచి ఆన్‌లైన్‌లో తొలగించారు. ఇదే స్ఫూర్తితో బనగానపల్లె పట్టణానికి చెందిన 23 మంది రైతుల 101 ఎకరాల చుక్కల భూములను కూడా నిషేధిత జాబితా నుంచి తప్పించారు.

**రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారంపై దృష్టి**

బేతంచర్ల తరహాలోనే రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన భూ వివాదాలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంది. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుంది గ్రామాల్లోని భూ సమస్యలకు ఇప్పటికే పరిష్కారం చూపింది. రీ సర్వే పేరుతో గత ప్రభుత్వం సృష్టించిన ఇబ్బందులను తొలగిస్తూ, లక్షలాది ఎకరాలకు విముక్తి కల్పిస్తోంది. ప్రభుత్వ తాజా నిర్ణయాలతో వేలాది మంది రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తూ, కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

## చైనాలో ఘోర అగ్నిప్రమాదం.. షూ ఫ్యాక్టరీలో 28 మంది సజీవ దహనం

చైనాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఆగ్నేయ చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్‌లో గల ఒక షూ ఫ్యాక్టరీలో గురువారం భారీ మంటలు చెలరేగడంతో 28 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. భవనంలో మరికొందరు చిక్కుకుని ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.షూ రాజధానిగా పిలిచే జిన్‌జియాంగ్ నగరంలోని హుయిటెంగ్ షూస్ ఫ్యాక్టరీలో ఈ విషాదం చోటుచేసుకుంది. బహుళ అంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగలు అలుముకున్నాయి. భవనం పైకప్పుపై చిక్కుకున్న కొందరు కార్మికులు ప్రాణరక్షణ కోసం ఆర్తనాదాలు చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే సుమారు 200 మంది అగ్నిమాపక సిబ్బంది 35 అగ్నిమాపక యంత్రాలతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.షూ తయారీలో వినియోగించే మండే స్వభావం కలిగిన ముడి పదార్థాల వల్లే మంటలు వేగంగా వ్యాపించినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ దుర్ఘటనపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదొక భారీ ప్రాణ నష్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితుల కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## ఇది నా ఆత్మగౌరవం మీద దాడి... ప్రాణం ఉన్నంతవరకు ప్రకాశ్ రెడ్డిని వెంటాడుతూనే ఉంటా

మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, వైసీపీ నేత తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై నిరాధార ఆరోపణలు చేసి తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని, ఇది తనకు, ప్రకాశ్ రెడ్డికి మధ్య జీవితకాలం జరిగే యుద్ధమని ప్రకటించారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రకాశ్ రెడ్డిని రాజకీయంగా వెంటాడతానని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని శపథం చేశారు. ఈ మేరకు మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.ఈ సందర్భంగా ఎంఎస్ రాజు మాట్లాడుతూ, "లేని ఆరోపణలు చేసి సమాజంలో నా గౌరవానికి భంగం కలిగించిన నిన్ను, నా ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టిన నిన్ను వదిలిపెట్టను. నీ అక్రమ ఆస్తుల దగ్గర నేనుంటా. నీ రాజకీయ పోరాటాన్ని చూస్తా. ఇది నా ఆత్మగౌరవం మీద జరిగిన దాడి. దున్నపోతు తల నరికే దొమ్మ పొగురున్న కులంలో పుట్టాను ప్రకాశ్.. భయం అనేది నాకు తెలీదు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.తోపుదుర్తి కుటుంబ చరిత్రపై కూడా రాజు సంచలన ఆరోపణలు చేశారు. "రూ.800 కోసం లారీ డ్రైవర్‌తో తన్నులు తిన్న చరిత్ర మీ సోదరుడిది. చెప్పుల షాపులో కస్టమర్లు వదిలివెళ్లిన పాత చెప్పులు దొంగలించిన చరిత్ర మీ కుటుంబానిది. అద్దె ఇళ్లలో ఉంటూ యజమానులకు అద్దె చెల్లించకుండా వేధించిన చరిత్ర మీది. సిగ్గు లేకుండా నా గురించి మాట్లాడతారా?" అని ప్రశ్నించారు. తన ఆరాధ్య దైవం చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యుల గురించి నీచంగా మాట్లాడిన ప్రకాశ్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డిని కటకటాల వెనక్కి పంపేంత వరకు తన పోరాటం ఆగదని రాజు స్పష్టం చేశారు. "నువ్వు ఎర మాత్రమే, నీ వెనక ఉన్న నీ అన్నే అసలు టార్గెట్" అని హెచ్చరించారు.తాను సామాన్య కుటుంబం నుంచి కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదని రాజు గుర్తుచేశారు. "టీడీపీ కార్యకర్తగా, పసుపు సైనికుడిగా ఉండటమే నాకు ఐదో పదవి. ప్రాణం ఉన్నంతవరకు పసుపు జెండా మోస్తా. చంద్రబాబు గారు నన్ను టీటీడీ బోర్డు సభ్యుడిగా నియమిస్తే, దాన్ని ఆదాయ వనరుగా మార్చుకోలేదు. నా గదికి నేనే అద్దె కడతాను, కనీసం లడ్డూ కూడా తీసుకోను. కానీ మీరు టీటీడీని వ్యాపారంగా మార్చుకున్నారు" అని ఆరోపించారు.తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని ప్రకాశ్ రెడ్డికి రాజు సవాల్ విసిరారు. "నాకు విల్లా ఎక్కడుంది?

నా పార్టీ ఆఫీసు స్థలం ఎక్కడ? బెంగళూరులో నాకు ఆస్తులు ఎక్కడున్నాయో చూపించు. నీకు గురువారం వరకు సమయం ఇస్తున్నా. ఆరోపణలు నిరూపించు లేదా పరిణామాలకు సిద్ధంగా ఉండు" అని డిమాండ్ చేశారు. ఇది కేవలం రాజకీయ పోరాటం కాదని, తన ఆత్మగౌరవ పోరాటమని, తాను ఒక్కడినే పోరాడతానని ఎంఎస్ రాజు తేల్చిచెప్పారు.

## 'ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు'..

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ ఆస్ట్రేలియాకు నిజమైన మిత్రుడని, తనకు ఎంతో ఆప్తుడని అన్నారు. మెల్‌బోర్న్‌లో జరిగిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో భారతీయులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు. ఎన్నో చారిత్రక కార్యక్రమాలకు ఈ స్టేడియం వేదికగా నిలిచిందని, కానీ భారతీయుల ఈ సమావేశం అత్యంత ప్రత్యేకమైందని అల్బనీస్ అన్నారు. ఈ సభలో కనిపిస్తున్న ఉత్సాహమే భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రధానిగా తాను రెండుసార్లు భారత్‌లో పర్యటించే అవకాశం దక్కిందని అల్బనీస్ గుర్తు చేసుకున్నారు. భారతదేశ అందాలు, ప్రజల ఆతిథ్యం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. 2023లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మోదీతో కలిసి రథంలో ప్రయాణించిన అనుభవాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. అప్పట్లో గుజరాత్‌లో చూసిన ఆప్యాయత, ఇప్పుడు ఈ సభలోనూ కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.భారత సంతతి ప్రజలు ఆస్ట్రేలియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అల్బనీస్ కొనియాడారు. ఆరోగ్యం, ఐటీ వంటి రంగాల్లో తమ సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు విద్యా రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ముందుగా స్పందించి సాయం చేసేది భారతీయులేనని వెల్లడించారు.భారతీయుల వల్ల ఆస్ట్రేలియా మరింత బలమైన, వైవిధ్యభరితమైన దేశంగా మారిందని అల్బనీస్ అన్నారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య బంధాన్ని మరింత బలపరిచే సజీవ వారధి భారత సంతతి ప్రజలేనని కొనియాడారు.

## ఏపీలో కారుణ్య మరణంపై స్పష్టత.. అమల్లోకి కొత్త నిబంధనలు

- మొదటి పేజి తరువాయి

వ్యవస్థలను ఉపసంహరిం చుకోవడానికి వీలు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ జులై 8న ఈ విధివిధానాలకు అధికారికంగా ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన 'గౌరవప్రదంగా మరణించే హక్కు'కు అనుగుణంగా ఈ నిబంధనలను రూపొందించారు. ప్యాసివ్ యూథనేషియా అంటే కోలుకోలేని స్థితిలో ఉన్న రోగులకు వెంటిలేటర్లు, ఫీడింగ్ ట్యూబ్‌లు వంటి కృత్రిమ వైద్య సహాయాన్ని నిలిపివేసి, వారు సహజంగా మరణించేందుకు అనుమతించడం. ఇది భారతదేశంలో నిషేధించబడిన 'యాక్టివ్ యూథనేషియా'కు భిన్నమైనది. సుప్రీంకోర్టు 2018లో 'కామన్ కాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో చారిత్రాత్మక తీర్పునిస్తూ ప్యాసివ్ యూథనేషియాకు అనుమతించినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఇప్పటివరకు అనిశ్చితి నెలకొంది.

**మార్గదర్శకాలలోని ముఖ్యాంశాలు**

ఈ కొత్త నిబంధనల ప్రకారం, స్పృహలో ఉన్న ఏ వ్యక్తి అయినా 'అడ్వాన్స్ డైరెక్టివ్' (ముందస్తు వీలునామా) రాసుకోవచ్చు. దీని ద్వారా భవిష్యత్తులో తనకు ఎలాంటి చికిత్స అందించాలో లేదా నిలిపివేయాలో ముందుగానే నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. ఇద్దరు సాక్షుల సమక్షంలో నోటరీ లేదా గెజిటెడ్ అధికారి ద్వారా ఈ పత్రాన్ని ధృవీకరించుకోవాలి.

ఒకవేళ రోగి పరిస్థితి విషమించి, చికిత్స ఫలించదని భావిస్తే సంబంధిత ఆసుపత్రి ఒక 'ప్రైమరీ మెడికల్ బోర్డు'ను ఏర్పాటు చేయాలి. ఈ బోర్డు 48 గంటల్లోగా తన నివేదికను సమర్పిస్తుంది. వారి సిఫార్సుల అనంతరం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) నేతృత్వంలోని 'సెకండరీ మెడికల్ బోర్డు' తుది నిర్ణయం తీసుకుంటుంది. కుటుంబ సభ్యుల అంగీకారం, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌కు సమాచారం అందించిన తర్వాతే వైద్య సహాయాన్ని నిలిపివేస్తారు. ఈ నిబంధనల అమలును డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారు. తాజా మార్గదర్శకాల వల్ల రోగుల కుటుంబాలపై మానసిక, ఆర్థిక భారం తగ్గడంతో పాటు, వైద్యులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## విశాఖలో కియాఎక్స్‌పోర్ట్ సెంటర్, శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ యూనిట్..

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఐదో రోజు (గురువారం) ఆయన పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు.

సియోల్‌లో కియా మోటార్స్ గ్లోబల్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టే హన్ లీ, ఇతర ఉన్నతాధికారులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రపంచ మార్కెట్ల కోసం విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సీకేడీ అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అంతకుముందు, సెమీకండక్టర్స్, ఓఎల్ఈడీ డిస్‌ప్లే పరికరాల తయారీ సంస్థ సునిక్ సిస్టమ్ సీఈవో ఎస్.డబ్ల్యూ. చుంగ్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో డిస్‌ప్లే పరికరాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇందుకు ముందుకొస్తే జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.తన పర్యటనలో భాగంగా లోకేశ్.. దక్షిణ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో అమలు చేస్తున్న 3ఎస్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని వివరించారు. ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో కోరారు.

## పోక్సో కేసు: బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

- మొదటి పేజి తరువాయి

జారీ చేసింది. దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా భగీరథ్‌ను హైకోర్టు ఆదేశించింది.

ఒక మైనర్ బాలికకు సంబంధించిన ఉదంతంలో మే 8వ తేదీన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైంది. ఈ కేసులో మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేయగా, అప్పటి నుంచి చర్లపల్లి జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. దాదాపు 45 రోజులుగా అతడు జైలులోనే ఉంటున్నాడు.బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా భగీరథ్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, నిందితుడు విద్యార్థి అని, జైలులో ఉండటం వల్ల చదువు నష్టపోతున్నాడని కోర్టుకు విన్నవించారు. అయితే, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెయిల్‌ను ద

వ్యతిరేకించారు. దర్యాప్తు కీలక దశలో ఉందని, నిందితుడిని విడుదల చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వాదించారు.

ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె. సుజన భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేశారు. కాగా, తన బీబీఏ పరీక్షలకు హాజరయ్యేందుకు భగీరథ్‌కు గతంలో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## రాజ్యసభ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు రవిచంద్ర

- మొదటి పేజి తరువాయి

చేసిన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలు అప్పగించారు.ఈ నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు రవిచంద్రకు ఈ ఉన్నత పదవి దక్కడం బీసీల ఎదుగుదలకు, తెలంగాణ హక్కుల సాధనకు ఎంతో కీలకంగా మారుతుందని మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన నిధులు, హక్కుల సాధనలో వద్దిరాజు పార్లమెంట్‌లో మరింత సమర్థవంతంగా గళం విప్పుతారని మున్నూరు కాపు సమాజం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అమరావతి ఛాంపియన్షిప్-2026 పోస్టర్ ఆవిష్కరణ

**జూలై 15 నుంచి ఆగస్టు 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలు**

**యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: కలెక్టర్ విజయకృష్ణన్**

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 9:** నేషనల్ స్పోర్ట్స్ డే 2026-27 కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించనున్న అమరావతి ఛాంపియన్షిప్-2026 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 17 ఏళ్లలోపు, 23 ఏళ్లలోపు బాలురు, బాలికల విభాగాల్లో ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్, యోగా తదితర మొత్తం 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఈ పోటీలు జూలై 15 నుంచి ఆగస్టు 29 వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల క్రీడాకారులతో పాటు యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిణి పూజారి శైలజ మాట్లాడుతూ, పోటీల్లో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) వెబ్‌సైట్‌లో ఆధార్ కార్డు ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదైన అభ్యర్థులకే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ప్రభుత్వ అనుమతులు అక్కర్లేదా ?

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు.**



**అరకులోయ పెన్ పవర్ జూలై 9:**మాకు ప్రభుత్వ అనుమతులు అక్కర్లేదు, గ్రామపంచాయతీ అధికారులతో మాకు సంబంధం లేదు, ఇది మా వ్యవహారం అనే రీతిలో అనుమతి లేని అక్రమ బినామీ నిర్మాణదారులు వ్యవహరిస్తున్నారు.. పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రం పెద్దలబుడు గ్రామపంచాయితీలో బెరాక చర్చి ప్రార్థన మందిరం సమీపంలో పాత మలేరియా కార్యాలయం ఎదురుగా ఓ గిరిజననేతరుడు దర్జాగా దౌర్జన్యంగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా 1/70 గిరిజన చట్టానికి ధిక్కరించి అక్రమ గృహ నిర్మాణం చేపడుతున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... గ్రామపంచాయతీ అధికారులకు మభ్యపెట్టి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పేసా కమిటీ తీర్మానం లేకుండా స్థానిక పాలకులతో కొమ్ముక్కై దర్జగా నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. పంచాయతీ రెవెన్యూ అధికారులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానిక గిరిజనులు అడిగితే స్థానిక పెద్దల పేరు చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.. గిరిజన చట్టాలను అతిక్రమించి మండల కేంద్రం నడిబొడ్డున అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు ముడుపులకు అలవాటుపడి అక్రమ నిర్మాణం వైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.. పట్టణ కేంద్రంలో అండగాఉంటూ వారి కుటుంబ సభ్యులకు వారి బంధువులకు అక్రమ నిర్మాణం చేపడుతూ గిరిజన చట్టాలను ధిక్కరిస్తున్నాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. నూతన అక్రమ నిర్మాణానికి కనీసం పంచాయితీ అధికారులు నోటీసులు కూడా అందించలేదంటే ఎంతవరకు సమంజసమని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు... నూతనంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చట్టపరమైన శాఖపరమైన చర్యలు చేపట్టాలని వారిపై యల్ టి అర్ కేసు నమోదు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల గ్రామపంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని సివిల్ ఏజెన్సీ సబ్ జడ్జి కోర్టును ఆశ్రయిస్తామని స్థానిక గిరిజనులు హెచ్చరిస్తున్నారు..

వివరణ.. పెద్దలబుడు గ్రామపంచాయతీ అధికారులకు వివరణ కోరగా నూతన క్రమ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని వారికి నోటీసులు అందిస్తామని వారు స్పష్టం చేశారు..

# ప్రపంచ జనాభా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి: కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 9:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవ పోస్టర్లు, బ్యానర్లను ఆమె ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), ఉపకేంద్రాల స్థాయిలో ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజల్లో కుటుంబ నియంత్రణపై చైతన్యం కల్పించాలని సూచించారు.

ప్రభుత్వం 2026 సంవత్సరానికి ప్రకటించిన "పిల్లల మధ్య సరైన వ్యవధి పాటిద్దాం -- ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై దంపతులకు సమగ్ర అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఛాయా నోటి మాత్రలు, ఇంజక్షన్లు, అంతర ఇంజెక్షన్లు, అత్యవసర గర్భనిరోధక మాత్రలు (జుజూ) వంటి ఆధునిక పద్ధతులను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన దంపతులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించే "లక్కీ డిప్" కార్యక్రమం ద్వారా తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులను విజయవంతంగా అనుసరిస్తున్న దంపతులను ఎంపిక చేసి నగదు బహుమతులతో ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. హైమావతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. చంద్రశేఖర్, జిల్లా గణాంకాధికారి రామచంద్రరావు, ఇతర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల విశాఖ పర్యటన






## ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై కలెక్టరేట్‌లో సమీక్ష

**విశాఖపట్నం, పెన్ పవర్, జూలై 9:** జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీలు అవినాష్ కుమార్, సంజయ్ కుమార్ గురువారం విశాఖపట్నం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పురోగతిని వివరించారు.

సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు జిల్లాలో చేపడుతున్న ఇంటింటి ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల పేర్ల తొలగింపు, అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చేపడుతున్న చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది.

ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరచడం, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించడం, ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించడం వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. బూత్ స్థాయి అధికారుల పనితీరు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిర్వహిస్తున్న చర్యలను అధికారులు సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాలపై ప్రజెంటేషన్ ద్వారా వివరాలు అందించారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి అర్హుడైన ఓటరు నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుడు చిన్నను ఫోన్‌లో పరామర్శించిన వైఎస్ జగన్

**ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం చేస్తామని హామీ**

**మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 9:**

విశాఖ సముద్రంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంలో ప్రాణాలతో బయటపడి చికిత్స పొందుతున్న మత్స్యకారుడు చిన్నను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఫోన్‌లో పరామర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నతో మాట్లాడిన ఆయన ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు.

ప్రమాదం జరిగిన రాత్రి పరిస్థితులు, పడవ బోల్తా పడిన అనంతరం ఎదురైన ఇబ్బందులు, తాను ఎలా ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు, చివరకు ఎవరు రక్షించారు వంటి విషయాలను చిన్న వైఎస్ జగన్‌కు వివరించారు. పడవ కొనుగోలుకు భారీగా అప్పులు చేశామని, ప్రమాదంలో సుమారు రూ.50 లక్షల విలువైన పడవ మునిగిపోవడంతో జీవనోపాధి కోల్పోయామని చిన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దీనిపై స్పందించిన వైఎస్ జగన్, బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని, అవసరమైతే స్వయంగా విశాఖకు వచ్చి పరామర్శిస్తానని హామీ ఇచ్చారు. పడవ నష్టానికి పరిహారం ఇవ్వకపోవడం వల్ల మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించినప్పటికీ, ప్రాణాలతో బయటపడి చికిత్స పొందుతున్న చిన్నకు ఇప్పటివరకు తగిన సహాయం అందలేదని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు.



అనంతరం విశాఖలోని కిమ్స్ ఆస్పత్రిలో చిన్నను పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సముద్ర ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1 కోటి చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రాణాలతో బయటపడిన చిన్నకు ప్రత్యేక ఆర్థిక సహాయం, మునిగిపోయిన పడవకు పూర్తి నష్టపరిహారం అందించాలని కోరారు.

మత్స్యకారుల భద్రత కోసం శాశ్వత చర్యలు చేపట్టాలని, సముద్రంలో ఉన్న పడవలను పర్యవేక్షించే సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, పార్టీ నాయకులు కట్టమూరి సతీష్, కిరణ్ రాజు, అనిల్ కుమార్ రాజు, మనోజ్ గొడబ, వాసు రాజు, రామరాజు, జానకిరామ్, కాండ్రపల్లి రోహిత్, భోగాది సన్యాసిరావు, గొందేసి శ్రీనివాస్ రెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# జనం మెచ్చిన నేత ఎమ్మెల్సీ బొత్స జన్మదిన వేడుక

- శెట్టి అప్పాలు ఆధ్వర్యంలో అరకులోయలో పార్టీ నేతలు సంబరం
- కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు.

**అరకులోయ పెన్ పవర్ జూలై 9:**జనం మెచ్చిన నేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు, మాజీ ఎంపీపీ,అరుకు మాజీ సమన్యాయకర్త, అరుణకుమారి ఆధ్వరంలో గురువారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. బెంజిపూర్ వారి నివాసంలో పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు అరకు నియోజకవర్గం నుండి ముఖ్య నాయకులతో బొత్స నివాసంకు సుమారు 60 నేతలు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం మెచ్చిన నేతగా బొత్స చరిత్ర ఉందన్నారు. ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా నిలిచారన్నారు, రాజకీయంలో ఆయనకు ఎవరు సాటిలేని విధంగా మచ్చలేని వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు పొంది ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి బొత్స అన్నారు, ఆయన రాజకీయ అరంగేట్రం చేసి దివంగత నేత స్వర్గీయ వైయస్సార్ అడుగుజాడలో నడుస్తూ జగనన్నకు చేతుడు వాదుడుగా నిలుస్తూ పార్టీ శ్రేణులకు పెద్ద దిక్కు అయ్యారన్నారు, ఆయన జన్మదినా వేడుకలు నిర్వహించడం మాకు ఒక వరంగా మారిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు, ఆయన ఆశయ సాధనకు సమిష్టిగా పార్టీ శ్రేణులు అందరూ పనిచేసి పార్టీ బలోపేతం కృషి చేయాలన్నారు, బొత్స మంచితనానికి మారుపేరు మచ్చలేని చంద్రుడుగా ఉత్తరాంధ్రలో వెలిసారన్నారు, ప్రతిపక్షాలు వెళ్లిన స్వార్థం లేకుండా ఒదిగి ఉండి పలకరించే స్వభావం కలిగిన ఓ మంచి వ్యక్తిత్వం గల నేత బొత్స సత్యనారాయణ అన్నారు, ఎంతోమందికి రాజకీయం బిక్షా పెట్టిన ఒక ఆదర్శవంతుడైన నాయకుడు రాష్ట్రంలో రాజకీయంలో ఓటమి వెరగని నేతగా చరిత్ర గల వ్యక్తిత్వమైన మహనేత బొత్స అన్నారు, నిండు నూరేళ్లు జీవితంతో ఎన్నో పదవులు అధిరోహించి ఆదర్శవంతుడిగా ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీను (హస్తిన కుమార్) అరకులోయ టౌన్ షిప్ ఎంపిటిసి సభ్యుడు ఆనంద్ కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జున్, పటాసి.కొండలరావు, తిరుపతి రావు, శెట్టి సోమేశ్వరరావు, అప్పలస్వామి, లచ్చు, చిరంజీవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఈఈగా పదోన్నతి పొందిన కె. జ్యోతిబాబుకు జీకే వీధిలో ఘన సన్మానం

- గిరిజన యువతకు ఆదర్శంగా నిలిచిన జ్యోతిబాబు ప్రశంసించిన బొబ్బిలి లక్ష్మణ్
- పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి అభినందనలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై9:**పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ)గా విధులు నిర్వహించి ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పదోన్నతి పొందిన కె. జ్యోతిబాబును జీకే వీధి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఎన్నో కష్టనష్టాలను అధిగమించి ఒక గిరిజనుడు ఈ స్థాయికి ఎదగడం సమాజానికే గర్వకారణమని అన్నారు. బాల్యంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు అంతరాయం ఏర్పడినప్పటికీ, పట్టుదల, కృషి, ప్రతిభతో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి ప్రభుత్వ సేవలో జూనియర్ ఇంజనీర్గా చేరారని గుర్తు చేశారు.జీకే వీధి, చింతపల్లి మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించి ప్రజల ప్రశంసలు పొందిన జ్యోతిబాబు, అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా సమర్థవంతంగా పనిచేసి ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పదోన్నతి పొందడం గిరిజన సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ గ్రామీణాభివృద్ధికి మరింత కృషి చేసి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల వైఎస్సార్సీపీ యువ నాయకులు కుందేరి రామకృష్ణ, అరికట్ల ఆంజనేయులు, రాజారావు తదితరులు పాల్గొని కె. జ్యోతిబాబును ఘనంగా అభినందించారు.

## గొన్నూరు వీధిలో బోరు పనులకు శంకుస్థాపన

- గ్రామానికి త్వరలో తాగునీటి సమస్యకు పరిష్కారం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దామనాపల్లి గ్రామం గొన్నూరు వీధిలో బోరు తవ్వకం పనులకు మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) బోయిన కుమారి గురువారం శంకుస్థాపన చేశారు.గొన్నూరు వీధిలో చాలాకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు గతంలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. గ్రామ ప్రజల సమస్యను గుర్తించిన అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో బోరు ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ బోరు ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగుతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీసా కార్యదర్శి మాదిరి చంటిబాబు, మాజీ ఎంపీపీ బాలరాజు, వైస్ ఎంపీపీ దేముడు, కూటమి నాయకులు పల్లం నాయుడు,వెంకటేశ్వర్లు, నాగరాజు, సాగిన లక్ష్మణరావు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిబాబు, మండల కార్యదర్శి వంతల చంటిబాబు, సోషల్ మీడియా ప్రతినిధి పాతూను లక్ష్మణ్, వైఎస్సార్సీపీ నాయకులు బోయిన వెంకట్, సత్తిబాబు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంజాయికి 'నో' చెప్పండి.. సైబర్ మోసాలకు చెక్ పెట్టండి

- అవగాహనతోనే గంజాయి, సైబర్ నేరాలకు అడ్డుకట్ట
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి -- ఎస్సై సురేష్
- సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 9:** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటేనే సమాజాన్ని సురక్షితంగా ఉంచగలమని గూడెం కొత్తవీధి పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో గంజాయి నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. గంజాయి రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.సైబర్ నేరాలపై మాట్లాడుతూ, గుర్తు తెలియని ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు లేదా సైబర్ హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు వివరించారు.అనంతరం పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా పత్రాలు పరిశీలించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం సుమారు 60 శాతం మంది వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండటం సంతోషకరమైన విషయమని, అయినప్పటికీ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్సై సురేష్ సూచించారు.ప్రజల సహకారంతోనే గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువత, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రజలకు అంకితం చేస్తాం

- హార్టికల్చర్ సిబ్బందితో పరిశీలించిన మాజీ రాష్ట్ర కార్యదర్శి బొండా



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జులై 09**
జీవీఎంసీ 87వ వార్డు పరిధి సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అభివృద్ధి పనులను మాజీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ హార్టికల్చర్ ఆఫీసర్ దాసుబాబుతో పరిశీలించారు . ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కాబోతుందని , అవసరమైన ప్రదేశాలలో మొక్కలను నాటాలని, వార్డ్ లో ఉన్న పార్కులను అభివృద్ధి చేయాలని , దినదిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో 87 వార్డు స్మార్ట్ వార్డ్ గా తీర్చి దిద్దాలని బొండా కోరారు. మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, జాన్ రమేష్, బొడ్డా సన్యాసి,ఆదినారాయణ, దశరద, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు ఇంటిపై కూలిన భారీ వృక్షం- తప్పిన ప్రమాదం

**అధికారుల పరిశీలన.. నష్టపరిహారం అందిస్తామని హామీ**



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్ జూలై 10:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని దేవరపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ఓ ఇంటిపై భారీ వృక్షం విరిగి పడింది. ఈ ఘటనలో ఇంటి పైకప్పు పూర్తిగా దెబ్బతినగా, కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన బీజేపీ మండల కార్యదర్శి దేవరపల్లి ప్రసాద్ బాబు నివాసంపై శుక్రవారం ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో భారీ వృక్షం విరిగి పడింది. దీంతో ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. ఘటన సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ప్రమాదం అనంతరం బాధితుడు స్థానిక వీఆర్వోకు సమాచారం అందించగా, అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నష్టాన్ని పరిశీలించారు. జరిగిన నష్టాన్ని నమోదు చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బలహీనమైన చెట్లు, ప్రమాదకర ప్రాంతాల సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు సిద్దేశ్వరరావు మృతి

- భౌతిక దేహాన్ని నివాళులర్పించిన విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు.
- కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.**మండలంలో గల ఏనుగురాయి పంచాయితీ, రాళ్లపుట్టు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మఠం సిద్దేశ్వరరావు స్వర్గస్తులయ్యారని, ఆయన భౌతిక దేహాన్ని పూలమాలతో నివాళులర్పించినట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు చిట్టపుల్లి ప్రసాదరావు, అంబిడి రామానుజులు, గంపరాయి మోహన్ రావు, సమరెడ్డి మోదకొండ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దేశ్వరరావు మరణవార్తను విని రాళ్లపుట్టులో వెళ్ళి ఆయన భౌతిక దేహాన్ని నివాళులర్పించామన్నారు. ఆయన కుమారుడు శ్రావణ్ కుమార్ ను, తల్లిని పరామర్శించి, 2వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు వారు పేర్కొన్నారు. మంచి మిత్రునీ కోల్పోయామని, మృదుస్వభావి, మంచి మనసున్న వ్యక్తి అనీ, ఆయన భౌతికంగా దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తాంగుల మహాదేవ్, వంతినిభ మాధవరావు, ఎం గుండాపడాలు, ముకుందరావు పడాల్, నర్సింగ్ రావు పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాల రేవుల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కు చర్యలు...!

**ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ ప్లాట్ ఏర్పాటు**




**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 9:** మండలంలోని మారుమూల బుదరాళ్ల పంచాయితీ పరిధిలోని బాలరేవుల గ్రామంలో ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బాలరేవుల్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని బిజెపి నేత మేడిపోయిన చక్కెర రావు (చిన్న) ట్రస్టు సభ్యులకు తెలపడంతో స్పందించి బాలరేవుల్లో త్రాగునీటి సమస్య తీర్చేందుకు ట్రస్ట్ సభ్యులు అంగీకరించినట్లు చిన్న తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నేత చిన్నా మాట్లాడుతూ... గత కొన్నేళ్లుగా కలుషిత త్రాగునీరు తాగటం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ట్రస్టు సభ్యులు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి దేవుడు, కుప్ప నగేష్, గ్రామర్తులు లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరి యువత క్రీడల్లో రాణించాలి...!



- మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం
- కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 9:** గిరి యువత క్రీడలలో రాణించాలని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు యువతకు పిలుపునిచ్చారు.
మండలంలోని బూదరాళ్ల పంచాయతీ మారుమూల కునుకూరు గ్రామ యువతకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మతో కలిసి సీఐ శ్రీనివాసరావు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... గిరి యువత చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు గిరి యువత బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు హితబోధ చేశారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ అవగాహన కల్పించారు. గంజాయి సాగు రవాణా చట్ట వ్యతిరేకమని అటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచిస్తూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆటపాటలపై దృష్టి సారించాలని తెలిపారు. గిరి యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సహిస్తూ యువతను చైతన్యవంతం చేసే దిశగా ఉచితంగా క్రీడా సామాగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లు కంట్రోల్ రూమ్ ని సంప్రదించాలి.

తహశీల్దార్ త్రివేణి హనుమంతు.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 9.**మండలంలో ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లు కంట్రోల్ రూమ్ ని సంప్రదిం చాలని స్థానిక తహశీల్దార్ హనుమంతు త్రివేణి అన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ దోషరహితమైన ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహిస్తుందన్నారు. సమగ్ర సవరణ జూలై 15న ప్రారంభించామన్నారు. సవరణ గడువు ఈనెల 14తో ముగుస్తుంద న్నారు. బీఎల్ వోల ద్వారా ఓటర్లకు ఇప్పటికే ఎన్యుమరేషన్ ఫారాలు అందజేశామన్నారు. ఓటర్లు సమగ్ర సమాచారంతో బీఎల్ వోలకు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. ఇప్పటికి ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లు వెంటనే రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ని సంప్రదించాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్ చేస్తేనే ఓటు కొన సాగుతుందన్నారు. ఓటర్లు పూర్తి సమాచారంతో కోసం 9494127132, 8950690449 నంబర్లకు సంప్రదించాలని తహశీల్దార్ తెలిపారు.

## శతశాతం ఓటరు నమోదు లక్ష్యంగా పనిచేయాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9:** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి శతశాతం అర్హులైన ఓటర్ల నమోదు పూర్తి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అధికారులను ఆదేశించారు.గురువారం గూడెం కొత్తవీధి మండలంలోని స్థానిక గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆమె, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి నమోదులో పురోగతిని ఆరా తీశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతీ యువకుల పేర్లు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారంతో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను సాధించాలని తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావుకు,సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.అలాగే అన్ని రాజకీయ పక్షాలు ఎస్ఐఆర్ సర్వేకు సహకరించాలని స్థానిక ఎంపీటీసీ పసుపులేటి నాగమణికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ పండ్ర పాల్ సచివాలయం సిబ్బంది బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల్లో జూలై 18న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పర్యటన

- పర్యటనను విజయవంతం చేయాలని సీపీఎం పిలుపు
- బాక్సైట్ సర్వేలు, 1/70 చట్టం, ఎస్ఐఆర్‌పై ప్రభుత్వాన్ని నిలదీసిన అప్పలనరస



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 10**: బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల్లో ఈ నెల 18న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పర్యటించనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని సీపీఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస పిలుపునిచ్చారు.జీకే వీధి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, చింతపల్లి, గూడెం కొత్తవీధి తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో చేపడుతున్న బాక్సైట్ ఖనిజ సర్వేలను ఆదివాసీలు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఆదివాసీల భూములు, అడవులు, సాంప్రదాయ హక్కులను దెబ్బతీసేలా ఈ సర్వేలు జరుగుతున్నాయని ఆరోపించారు.బాక్సైట్ మైనింగ్, హైడ్రో ప్రాజెక్టుల వల్ల అడవుల నాశనం, వ్యవసాయ భూముల కోల్పోవడం, పర్యావరణానికి తీవ్ర నష్టం, ఆదివాసీల జీవన విధానంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. గతంలో కూడా బాక్సైట్ మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆదివాసీలు, వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు.ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభలకు రాజ్యాంగం కల్పించిన అధికారాలను ప్రభుత్వం గౌరవించాలని, ఆదివాసీల భూమి, అడవి, నీటి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో వనరుల దోపిడీని అడ్డుకునేందుకు సీపీఎం రాజకీయంగా పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. 1/70 చట్టాన్ని రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడాలని అప్పలనరస కోరారు. అక్రమ మైనింగ్‌కు ఆదివాసీ చట్టాలు అడ్డంకిగా ఉన్నాయనే ఉద్దేశంతో వాటిని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానం వ్యక్తం చేశారు.ఆదివాసీలకు ప్రత్యామ్నాయ జీఓ జారీ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంతాల్లో గడువు పొడిగించాలని కోరారు. గ్రామసభల ఆమోదానికే ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలు అందుబాటులో లేరనే కారణంతో వారి పేర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బీసీహెచ్ పడాల్, జీకే వీధి మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, సత్యనారాయణ, బాలయ్య, చంటిబాబు, చింతపల్లి మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.






# అమృత్ భారత్ పథకంతో సింహాచలం రైల్వే స్టేషన్‌కు ఆధునిక రూపు

- రూ.20 కోట్లతో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు
- భక్తులకు, ప్రయాణికులకు ప్రపంచస్థాయి వసతులే లక్ష్యం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూలై 9 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద సింహాచలం రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణాన్ని సందర్శించిన ఆయన, నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రయాణికులకు కల్పించనున్న సౌకర్యాలపై రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు, స్థానిక ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో స్టేషన్‌ను అత్యాధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయితే సింహాచలం రైల్వే స్టేషన్‌కు కొత్త రూపు వస్తుందని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను ప్రతిబింబించేలా సింహాచలం దేవస్థానం గోపురాన్ని పోలి ఉండే విధంగా ప్రధాన ప్రవేశ ద్వారం రూపకల్పన చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని గణబాబు అన్నారు. ఇది సింహాచలం క్షేత్ర వైభవాన్ని ప్రతిబింబించేలా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. అమృత్ భారత్ పథకం కింద ప్లాట్‌ఫారాల విస్తరణ, విశాలమైన వెయిటింగ్ హాళ్లు, ఆధునిక లైటింగ్ వ్యవస్థ, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ప్రయాణికులకు అనుకూలమైన రహదారి అనుసంధానం, మెరుగైన పార్కింగ్ వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు వివరించారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గణబాబు అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పని చేసి, స్టేషన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రైల్వే అధికారులు, స్థానిక నాయకులు అనూష, నారపల్లి సత్తిరాజు, మాజీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, అరుణ్, ఎలమంచిలి ప్రసాద్, దాడి రమేష్ నాయుడు, దాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే గణబాబు

- కంపెనీతో చర్చించి రూ.16 లక్షల పరిహారం ఇప్పించిన ప్రజాప్రతినిధి
- మృతుడి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూలై 9 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న అతని కుటుంబానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు అండగా నిలిచి రూ.16 లక్షల పరిహారం అందేలా చొరవ చూపారు. 62వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీకి చెందిన కంబాల చంటి ఎం.ఈ.ఎస్ క్వార్టర్స్‌లో అంజలి టెక్స్‌నీస్ కంపెనీ తరపున విధులు నిర్వహిస్తుండగా జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న చంటి మృతితో అతని తల్లిదండ్రులు కంబాల కృష్ణవేణి, చిన్నారావులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గణబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారు. సంబంధిత అంజలి టెక్స్‌నీస్ కంపెనీ యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపి, కార్మికుడి కుటుంబానికి తగిన పరిహారం చెల్లించేలా ఒప్పించారు. ఎమ్మెల్యే చొరవ ఫలితంగా కంపెనీ రూ.16 లక్షల పరిహారం అందించేందుకు అంగీకరించింది. ఎమ్మెల్యే గణబాబు సమన్వయంతో అంగీకరించిన మొత్తం రూ.16 లక్షలను గురువారం మృతుడి తల్లిదండ్రులైన కంబాల కృష్ణవేణి, చిన్నారావుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేశారు. దీంతో కుటుంబానికి తక్షణ ఆర్థిక భరోసా లభించింది. తమ కుమారుడిని తిరిగి తీసుకురాలేకపోయినా, తమ భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించి న్యాయం జరిగేలా కృషి చేసిన ఎమ్మెల్యే గణబాబుకు మృతుడి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కాలనీ వాసులు కూడా స్పందిస్తూ, కార్మిక కుటుంబానికి అండగా నిలిచి పరిహారం ఇప్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడకుండా వారికి న్యాయం జరిగేలా ప్రజాప్రతినిధులు, యాజమాన్యాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే గణబాబు చూపిన చొరవతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా లభించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# ఈఈగా పదోన్నతి పొందిన కె. జ్యోతిబాబుకు జీకే వీధిలో ఘన సన్మానం

- గిరిజన యువతకు ఆదర్శంగా నిలిచిన జ్యోతిబాబు ప్రశంసించిన బొబ్బిలి లక్ష్మణ్
- పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి అభినందనలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై9:**పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ)గా విధులు నిర్వహించి ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పదోన్నతి పొందిన కె. జ్యోతిబాబును జీకే వీధి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఎన్నో కష్టనష్టాలను అధిగమించి ఒక గిరిజనుడు ఈ స్థాయికి ఎదగడం సమాజానికే గర్వకారణమని అన్నారు. బాల్యంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు అంతరాయం ఏర్పడినప్పటికీ, పట్టుదల, కృషి, ప్రతిభతో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి ప్రభుత్వ సేవలో జూనియర్ ఇంజనీర్‌గా చేరారని గుర్తు చేశారు.జీకే వీధి, చింతపల్లి మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించి ప్రజల ప్రశంసలు పొందిన జ్యోతిబాబు, అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సమర్థవంతంగా పనిచేసి ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందడం గిరిజన సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ గ్రామీణాభివృద్ధికి మరింత కృషి చేసి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల వైఎస్సార్‌సీపీ యువ నాయకులు కుందేరి రామకృష్ణ, అరికట్ల ఆంజనేయులు, రాజారావు తదితరులు పాల్గొని కె. జ్యోతిబాబును ఘనంగా అభినందించారు.

# సింహాచలం గోశాలలో 'సీత' ప్రత్యేక శిక్షణ విజయవంతం

- గోసంరక్షణలో శాస్త్రీయ విధానాల అమలే లక్ష్యం
- శిక్షణలో పాల్గొన్న ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు
- నిపుణులకు ఘన సన్మానం చేసిన ఈవో జల్లేపల్లి వెంకట్రావు



**సింహాచలం, పెన్ పవర్, జూలై 9 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలోని కృష్ణాపురం గోశాలలో రాష్ట్ర దేవాదాయ శాఖ శిక్షణా సంస్థ (సీత) నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. గోసంరక్షణ, గోశాలల సమర్థ నిర్వహణ, పశువుల ఆరోగ్య పరిరక్షణపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం రాష్ట్రంలోని వివిధ దేవాలయాల గోశాల సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, గోశాలల నిర్వహణలో శాస్త్రీయ విధానాలను అమలు చేయడం ద్వారా పశువుల సంక్షేమాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. పరిశుభ్రత, పశువుల ఆరోగ్య సంరక్షణ, సమర్థ నిర్వహణతో పాటు పంచగవ్య ఉత్పత్తుల ప్రోత్సాహానికి శిక్షణలో పొందిన అవగాహనను ఆయా దేవాలయాల్లో అమలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ గోశాలలను ఆదర్శవంతమైన గోసంరక్షణ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈవో ఆశాభావం వ్యక్తం చేశారు. గోశాల సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించి, ఆధునిక పద్ధతులను అమలు చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో సేవలందించిన పశు సంవర్ధక శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ శర్మ, డా. గౌతమ్‌లను ఈవో జల్లేపల్లి వెంకట్రావు ఘనంగా సన్మానించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వివిధ దేవాలయాల గోశాలల సూపర్వైజర్లు, సూపరింటెండెంట్లు, క్లర్కులు, కృష్ణాపురం గోశాల సిబ్బంది, శిక్షకులు, ప్రతినిధులకు ఆయన చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. శిక్షణ ద్వారా పొందిన విజ్ఞానాన్ని తమ తమ దేవాలయాల్లో అమలు చేసి గోశాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పర్యవేక్షణాధికారి మూలా వాసు, సీత సీనియర్ సహాయకులు లక్ష్మణస్వామి, గోశాల సిబ్బంది, వివిధ దేవాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న ప్రతినిధులు దేవస్థానం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సరైన రహదారిలేక బురదలో అవస్థలు

**కరిముఖిపుట్టు జంక్షన్ నుండి చెరువువీధి వరకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.**మండలంలోని జర్రెల గ్రామపంచాయతీ, కరిముక్కిపుట్ జంక్షన్ నుండి చెరువువీధి వరకు సుమారు 3 కిలోమీటర్లు సరైనా రోడ్డులేక బురదలో అవస్థలు పడుతున్నట్లు, తక్షణమే బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల గిరిజనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు సౌకర్యంలేక వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందుల పరిస్థితుల్లో కరిముఖిపుట్టు పాఠశాల విద్యార్థులు బురద మయంగా మారిన రోడ్డుపై తప్పని పరిస్థితుల్లో పాఠశాలకు వెళ్ళుటకు రాకపోకలు సాగిస్తున్నారు. కరిముఖిపుట్టు జంక్షన్ నుండి చీడిపుట్టు, మంగలిపుట్టు, చెఱువువీధి, కొత్తూరు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రికి వెళ్లాలన్న, 108 వాహనం రావాలన్న రహదారి సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిఆర్ డిపోకు వెళ్లి నిత్యవసరుకులు తీసుకొని రోడ్డు సౌకర్యం లేక మోసుకొని వచ్చే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని, వాహనం బురద కూరుకొని పోయి ప్రమాదాలు చోటు చేసుకొనే దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# బాల కార్మికుల యజమానులపై కలెక్టర్ ఉక్కు పాదం.



**కలెక్టర్ చొరవతో బాల కార్మికుడికి పునరావాసం**

**హుకుంపేట పెన్ పవర్ జులై 9:**హుకుంపేట మండలంలోని ఓ మిఠాయి కొట్టు లో బాల కార్మికులతో వెట్టి చాకిరి చేపిస్తున్నట్టు పలు స్థానిక పత్రికలలో కార్మికుల నిర్మూలన మాటలలోనేనా? అల్లూరి జిల్లాలో బాల కార్మికుని వెట్టి చాకిరి అనే శీర్షికలతో ప్రచురితమైన విషయం పాటకులకు విధితమే ఈ. వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి, వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఐసీపీఎస్ , ఐసిడిఎస్ మరియు సీడ్స్ సంస్థల ప్రతినిధులతో కూడిన సంయుక్త బృందం హుకుంపేట మండలంలోని పలు చిన్న దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.

తనిఖీల సందర్భంగా దేవి స్వీట్స్ అండ్ పకోడీ దుకాణంలో 14 సంవత్సరాలు నిండని ఒక బాలుడు కార్మికుడు పనిచేస్తున్నట్లు గుర్తించి, వెంటనే అతడిని రక్షించి విశాఖపట్నంలోని ఆరిలోవ బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. బాలుడికి అవసరమైన సంరక్షణ, విద్య మరియు పునరావాస సేవలు అందించే చర్యలు చేపట్టారు.

బాల కార్మికుడిని పనిలో పెట్టుకున్న దుకాణ యజమానిపై బాల కార్మికుల నిషేధం మరియు నియంత్రణ చట్టంతో పాటు కనీస వేతనాల చట్టం నిబంధనల మేరకు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.జిల్లాలో బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా గుర్తించినట్లయితే ప్రజలు వెంటనే సంబంధిత శాఖ అధికారులకు లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని అధికారులు తెలియజేసారు

## పోస్ట్ మెట్రిక్ హాస్టల్ పరిశీలించిన ఐటీడీఏ పీవో

- పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలు
- ఏపీఆర్ జెసి ప్రిన్సిపాల్ ని మందలించిన ఐటీడీఏ పీవో




**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 9:** కాకరపాడు జూనియర్ కళాశాలలోపరిసరాలను పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ హెచ్చరించారు. గురువారం మండలంలోని పర్యటించిన ఐటీడీఏ పీవో ముందుగా కాకరపాడు పోస్ట్మెట్రిక్ హాస్టల్ ఖాళీగా ఉండటంతో పరిశీలించి ఇక్కడ ఐటీడీఏ తరఫున ప్రజలకు ఉపయోగపడే విధంగాఏదైనా పెట్టడానికి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అలాగే కాకరపాడు ఏపీఆర్జేసీ జూనియర్ కళాశాలను పరిశీలించారు. కాలేజీ టాయిలెట్లను పరిశీలించి పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ సత్యనారాయణ మందలించారు ఇకపై శుభ్రంగా లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం కాలేజీ ఎదురుగా ఉన్న పూరి గుడిసెలను ఖాళీ చేయించాలని గ్రామస్తులు తెలపడంతో సంబంధిత అధికారైన తాసిల్దారుకు చెప్పి ఈ విషయంపై త్వరితగతిన ఖాళీ చేయించాలని తాసిల్దార్ ప్రసాదుకు పిఓ ఆదిత్య వర్మ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యుఓ క్రాంతి కుమార్, కాలేజీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును ఎన్నాళ్ళు ఆపగలరు.




**గుమ్మలక్ష్మీపురం జులై 09 పెన్ పవర్.** గిరిజన సంఘాల నాయకులు,ఎస్ఎఫ్ఐ నాయకులను గృహ నిర్బంధం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు బొత్తాడ గౌరీ శంకర్రావు గురువారం నాడు పత్రిక విలేకరులతో అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్యం,ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యంత కీలక సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు ముందుగానే సమాచారం ఇచ్చి శాంతియుతంగా ఎమ్మెల్యేని కలవడానికి వెళ్తున్న గిరిజన సంఘాల నాయకులు,ఎస్ఎఫ్ఐ నాయకులను గృహ నిర్బంధం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.సమస్యలను వినాల్సిన ప్రభుత్వం,ప్రశ్నించే గొంతులను అణచివేయడం అత్యంత బాధాకరం.ఏజెన్సీ ప్రాంతాల్లో గత ఏడాది నుంచి ఈ సంవత్సరం వరకు విద్యార్థుల మరణాలు పెరుగుతున్నాయి.మలేరియా,డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రతి ఏడాది విజృంభిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు దోమతెరలు అందించాలని,ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరడం తప్పా?.ప్రస్తుతం జ్వరాల సీజన్ కారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకే బెడ్‌పై ఇద్దరు,ముగ్గురు రోగులు చికిత్స పొందాల్సిన పరిస్థితి నెలకొందని.కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అలాగే,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి తొలి సంతకంగా ప్రకటించిన ఏఎన్ఎంల నియామకాల హామీ ఇప్పటికీ అమలులోకి రాకపోవడం విచారకరం.ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను వెంటనే భర్తీ చేసి,ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామ్మన్నారు.గిరిజన ప్రాంతాల హక్కులకు సంబంధించిన జీవో నెం.3 అంశంపై కూడా రాజ్యాంగబద్ధంగా తమ గోడును వినిపించేందుకు వస్తున్న ప్రజా సంఘాల నాయకులను అడ్డుకోవడం సరైన విధానం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది.సమస్యలను అణచివేయడం కాదు,సంబంధిత నాయకులను పిలిపించి చర్చించి పరిష్కార మార్గాలు చూపించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు.

ఎస్ఎఫ్ఐ విడుదల చేసిన పాంప్లెట్‌లో పేర్కొన్నట్లుగా గిరిజన విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగించే అంశం.విద్యా మౌలిక వసతుల మెరుగుదల,హాస్టళ్లలో వసతుల కల్పన,వైద్య సేవల బలోపేతం,ఏఎన్ఎంల నియామకం,కొత్త ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం వంటి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని హితవు పలుకుతున్నామని గౌరీ శంకర్రావు అన్నారు..

## 21 కిలోల గంజాయి స్వాధీనం

- అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా అరెస్ట్
- ఇద్దరు పరారీ




**డుంబ్రిగూడ పెన్ పవర్ జూలై 9:** డంబ్రిగుడ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొందుగూడ గ్రామ సమీపంలో 08-07-2026 తేదీన నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న 21 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

డుంబ్రిగూడ ఎస్.ఐ. ఎల్. సురేష్ అందించిన వివరాల ప్రకారం అందిన విశ్వసనీయ సమాచారంతో, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్ మీదుగా బెంగళూరుకు గంజాయిని తరలిస్తున్న సాంట్రో కారు (ఏ= 02 దీూ 2766) మరియు పైలట్ వాహనంగా ఉపయోగిస్తున్న అపాచీ మోటార్ సైకిల్ (ాఱ 10 చీ 4912) నెంబర్ గల వాహనాలను అడ్డగించి తనిఖీ చేయగా సాంట్రో కారులో 11 ప్యాకెట్లలో మొత్తం 21 కిలోల గంజాయి లభించగా, గంజాయి, ఒక సాంట్రో కారు, ఒక అపాచీ మోటార్ సైకిల్ మరియు 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని అలాగే నలుగురు నిందితులను అరెస్ట్ చేశామని మరియు ఒక బాలుడిని జూవినల్ హెూమ్ కి తరలించామని ఎస్ ఐ ఎల్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాలలో ఏఐ ఫర్ సస్టైనబిలిటీపై వర్క్‌షాప్



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జులై 09 :** దువ్వాడలోని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ కార్యాలయం ఆధ్వర్యంలో బి.టెక్ విద్యార్థుల కోసం ఏఐ ఫర్ సస్టైనబిలిటీ -- హార్నెసింగ్ ఏఐ టు బిల్డ్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై వారం రోజుల వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు . వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుస్థిర అభివృద్ధి సవాళ్లను కృత్రిమ మేధస్సు ద్వారా ఎలా పరిష్కరించవచ్చో అవగాహన కల్పించడంతో పాటు, భవిష్యత్‌కు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించడమే ప్రధాన లక్ష్యం అని కళాశాల యాజమాన్యం తెలిపింది . సెషన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ -- సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాలకు చెందిన 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో సుస్థిర అభివృద్ధి కోసం కృత్రిమ మేధస్సు పాత్రపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన సాంకేతిక ఆవిష్కరణల పట్ల చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశం.

సాంకేతిక శిక్షణా కార్యక్రమాన్ని వన్ ఎం వన్ బీ సంస్థకు చెందిన నిపుణుడు నిర్వహించారు . కృత్రిమ మేధస్సు ప్రాథమిక అంశాలు, ఐక్యరాజ్యసమితి రూపొందించిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, విద్య, స్మార్ట్ సిటీస్ వంటి రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగంపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఇంటరాక్టివ్ డిస్కషన్స్, వాస్తవ జీవిత కేస్ స్టడీస్, హ్యాండ్స్-ఆన్ డెమాన్‌స్ట్రేషన్స్, సహకార అభ్యాస కార్యక్రమాల ద్వారా సామాజిక, పర్యావరణ సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించడంలో కృత్రిమ మేధస్సును ఎలా సమర్థవంతంగా వినియోగించాలో విద్యార్థులకు వివరించారు.

నిర్దేశిత లెర్నింగ్ మాడ్యూల్స్, అసెస్‌మెంట్స్ విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఈవై, మైక్రోసాఫ్ట్, ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ నుంచి అంతర్జాతీయ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు అందజేశారు . సర్టిఫికేషన్లు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాలను పెంపొందించి, భవిష్యత్ ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను సంబంధిత విభాగాల అధ్యాపకులు సమన్వయం చేస్తూ, కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు కృషి చేయడంతో పాటు విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదన రావు, ఇండస్ట్రియల్ రిలేషన్స్ డీన్ డా. చి. రోహిణి కుమార్ మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధితో కృత్రిమ మేధస్సును అనుసంధానం చేయడం నేటి అవసరమని, సమాజ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలను అందించగల భావి ఇంజినీర్లను తీర్చిదిద్దడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ పరిశ్రమ ఆధారిత శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంతర్జాతీయ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లను సాధించి తమ వృత్తి జీవితానికి మరింత బలమైన పునాది వేసుకోవాలని వారు ఆకాంక్షించారు.

## అనధికార అదన అంతస్తు నిర్మాణం పై స్థానికులు ఆందోళన

- సా(స)ర్ బాగా బిజీ... నిర్మాణదారునికి మధ్యవర్తి గా ప్లానింగ్ సెక్రెటరీ"ప్లానింగ్ వేరు"
- గ్రామ సచివాలయానికి కూత వేటు దూరంలో భవన నిర్మాణం కళ్ళు మూసుకున్న ప్లానింగ్ సెక్రటరీ
- బిప నెంబర్లు ఇవ్వడం లేట్ అవుతుంది ఫోన్ నెంబర్ కావాలా! మాట్లాడుతారా!



విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 9 జీవీఎంసీ11వ వార్డు 16 వ గ్రామ సచివాలయం పరిధిలో సుమారు మూడు మీటర్లు వెడల్పు ఉన్న రోడ్డుకు అనుకుని భారీ అదన అంతస్తు భవనం నిర్మాణంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మాణం జరుగుతుందనీ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

నిర్మాణపు వివరాలువివరాలు కోరితే సర్ లో బిజీగా ఉన్నాము, అంటూ నిర్మాణదారుని ఫోన్ నెంబర్ ఇమ్మంటారా ! మాట్లాడమంటారా !అని మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నా గ్రామ సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ. నిర్మిస్తున్ననిర్మాణం పై వివరాల కోసం గ్రామ సచివాలయం కు వెళ్లిన వారికి ప్లానింగ్ సెక్రటరీ ఇచ్చే సమాధానం ఇదే ...ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని,ముస్తఫా కాలనీ పరిసర ప్రాంతాలు లో త్రాగునీటికి కష్టాలు ఎక్కువయ్యాయని ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో త్రాగినీటి సమస్య తీవ్రంగా ఉందని,నిర్మాణ అవసరాల కోసం బోర్వెల్ తవ్వడం వలన సమస్య మరింత పెరిగిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మూడు మీటర్లు రోడ్డులో భారీ భవన నిర్మాణం తో జరగకూడని సంఘటన జరిగిన దానికి బాధ్యులు ఎవరు !నిర్మాణం పై జీవీఎంసీఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి అక్రమాలు తేలితే నిర్మాణాన్ని నిలిపేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని, వాటికి ప్రోత్సహిస్తున్న సిబ్బంది పై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## నేడు13 వ వార్డులో 'రెవెన్యూ సదస్సు"

**9,10,11,12,13,వార్డుల రెవెన్యూ సమస్యల పరిష్కారావేదిక:**

**టీడీపీ వార్డు అధ్యక్షులు ఏడువాకు సన్యాసిరావు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూలై 9:** జీవీఎంసీ13వ వార్డు ఆరిలోవ చివరి బస్ స్టాప్ వద్ద నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు జీవీఎంసీ కళ్యాణ మండపం లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అధ్యక్షతన 9,10,11,12,13 వార్డుల రెవెన్యూకు సంబందించిన సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నామని,ఈ సదస్సులో శాసనసభ్యులతో పాటు,జిల్లా రెవెన్యూ అధికారులు,మండల రెవెన్యూ అధికారులు పాల్గొని రెవెన్యూ సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని గ్రీవెన్స్ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా ప్రజలు వేదికను ఉపయోగించుకోవాలని, 13వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు తెలిపారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు విధిగా రసీదులు పొందాలని తెలిపారు.

## 1.80 కోట్లతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



**పెదగూడ నుండి కొడాపుట్టు ఘాటీ వరకు రోడ్డు నిర్మాణం.**

**టీడీపీ డివిజన్ నాయకుడు, తాజా మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల పరిధిలో పెదగూడ నుండి కొడాపుట్టు ఘాటీ వరకు ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుండి 1.80 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసినట్లు స్థానిక తాజా మాజీ సర్పంచ్, టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కిడారి సర్వేశ్వరరావు హయాంలో మంజూరు అయినా రోడ్డు అని, అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరవాత రోడ్డును పట్టించుకోక ఆగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత రోడ్ల నిర్మాణాలు పరుగులు పెట్టిస్తుందనన్నారు. పెదగూడ నుండి కొడాపుట్టు రోడ్డు నిర్మాణం పూర్తయితే పెదగూడ, దారెలా పంచాయతీల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, పెదగూడ మాజీ సర్పంచ్ బాబురావు, దారెలా స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున, పెదగూడ ఎంపీటీసీ మన్మధరావు, మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, పెదగూడ మాజీ సర్పంచ్ కూటమి నాయకులతో రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పెదగూడ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు జోగేష్, జనసేన నాయకుడు నాగేష్ కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం, అచ్చిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 17న ముఖ్యమంత్రి రంపచోడవరం పర్యటన

- అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి
- కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:** ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రంపచోడవరం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాలను సందర్శించిన కలెక్టర్ కార్యక్రమ వేదిక, అతిథుల ఆసన వ్యవస్థ, విద్యార్థులు, తల్లిదండ్రులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “తల్లికి వందనం” మరియు “మెగా పేరెంట్స్ మీటింగ్” కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 17న రంపచోడవరం రానున్నట్లు తెలిపారు. పోలవరం జిల్లా ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారిగా జిల్లాకు వస్తున్నందున ఈ పర్యటనను విజయవంతం చేయడం అన్ని శాఖల బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, కూర్చునే ఏర్పాట్లు తదితర అన్ని సౌకర్యాలను పకడ్బందీగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ, పోలీసు, పంచాయతీరాజ్, రోడ్లు--భవనాలు, విద్యుత్, వైద్య ఆరోగ్య, గ్రామీణ తాగునీటి శాఖలతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక అనుమతులు వచ్చిన వెంటనే వెల్లడిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, రంపచోడవరం ఉపవిభాగ పోలీసు అధికారి అశ్రఫ్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, తహసీల్దార్ సి.హెచ్. బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, పలు శాఖల ఇంజనీర్లు ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా నాణ్యమైన బోధన అందించాలి

- పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠాలు పూర్తిగా అర్థమయ్యేలా అవసరమైతే ఒకటికి రెండుసార్లు బోధించి నాణ్యమైన విద్య అందించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం రంపచోడవరంలోని ప్రభుత్వ హైస్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సంఖ్య, బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు అర్థమవుతున్నాయా అని ఆరా తీశారు.అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు, యూనిఫాంల పంపిణీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు వేడివేడిగా, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పదో తరగతిలో ప్రతి ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, తహసీల్దార్ సీహెచ్. బాలాజీ, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కనివాడ, వేజువాడ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న “నెలకు ఒక నియోజకవర్గం -- ఒక గ్రామం” కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ శుక్రవారం (జూలై 10) గుర్తేడు మండలంలోని కనివాడ, వేజువాడ గ్రామాల్లో పర్యటించనున్నారు.

ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ పర్యటనలో కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. అలాగే గ్రామస్తులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.ఈ పర్యటనలో ఆయా శాఖల అధికారులు పాల్గొననున్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్--2026 యువతకు సువర్ణావకాశం

**జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్--2026 యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి భవిష్యత్ ఛాంపియన్లుగా తీర్చిదిద్దే గొప్ప వేదికగా నిలుస్తుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు.గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అమరావతి ఛాంపియన్‌షిప్--2026 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఈ ఛాంపియన్‌షిప్ ఉత్తమ అవకాశమని తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుభావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన బాలబాలికలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అండర్--17 బాలురు, బాలికలు, అండర్--23 యువకులు, యువతులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, యోగా తదితర 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జూలై 17 నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభమై ఆగస్టు 26 నాటికి వివిధ దశల్లో పూర్తవుతాయని, అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న విజేతలకు మొత్తం రూ.91.90 లక్షల నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.

ఛాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, సీపీఓ వెంకట్రావు, ఆర్టీసీ డీఎం మార్గరెట్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్,తహసీల్దార్ సీహెచ్. బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, జిల్లా క్రీడా అధికారి కె. పోతురాజు, పీడీ తిరుపతి, సీఎంఓ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.






## చింత చెట్టు వల్ల పొంచి ఉన్న ప్రమాదం



- ప్రాణ ఆస్తి నష్టం జరగక ముందే చెట్టును తొలగించండి
- పిడిఓ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు ఉద్యోగులు

**వై రామవరం, పెన్ పవర్, జూలై 9 :** చవిటి దిబ్బలు గ్రామంలో ప్రభుత్వ భవనాల మధ్యలో ఉన్న పురాతన కాలంనాటి చింతచెట్టు వల్ల ప్రమాదం పొంచి ఉందని ఉద్యోగులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చవిటి దిబ్బల గ్రామంలో లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఏఎన్ఎం సబ్ సెంటర్లు ఉన్నాయని, వీటి మధ్యలో రహదారి ప్రక్కన పురాతన కాలం నాటి చింత చెట్టు ప్రమాదభరితంగా ఉందని తెలిపారు. వర్షాకాలంలో వర్షాలకు గాలులకు కూలిపోతే అనుకోని ప్రమాదం సంభవించే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమయంలో ఈ పరిస్థితి జరిగితే ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే పరిస్థితులు ఉన్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై



పంచాయతీ అభివృద్ధి అధికారి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఉద్యోగులు, గ్రామస్తులు తెలిపారు. చింత చెట్టు తొలగించే విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని వీరు కోరుచున్నారు.

## సీజ్ చేసిన షాపు నుండి అక్రమంగా యూరియా బస్తాలు తరలింపు

### జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ షాప్ పై సెక్షన్ 6ఏ కేసు



**కూనవరం,పెన్ పవర్,జూలై9.** జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణం నుండి యూరియా బస్తాలను అక్రమంగా తరలిస్తున్నారని తాసిల్దార్ ధర్మేందర్ కు సమాచారం రావడంతో రైడ్ చేసి పట్టుకున్నారు.కూనవరం మండలంలోని పోచవరం కాలనీ నందు ఉన్న జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ గతంలో కూడా యూరియా బస్తాలను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని షాపును సీజ్ చేయడం జరిగింది.సీజ్ చేసిన షాప్ నుండి అక్రమంగా యూరియా బస్తాలను తరలిస్తుండడంతో స్థానికుల సమాచారంతో తాసిల్దార్ ధర్మేందర్,వ్యవసాయ అధికారి దేవి,రెవెన్యూ సిబ్బంది రెండు ట్రాక్టర్ లో ఉన్న 79 యూరియా బస్తాలను,జ్ఞాన శక్తి ఫెర్టిలైజర్స్ షాపు నందు నిల్వ ఉన్న 92 బస్తాలు మొత్తం 171 బస్తాలను సేఫ్ కస్టడీ నిమిత్తం పిఏసిసిఎస్ (సొసైటీ)బోర్డ్ నందు భద్రపరిచామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.యూరియా బస్తాలను తరలించిన రెండు ట్రాక్టర్లను తాసిల్దార్ కార్యాలయం ఉంచడం జరిగిందని అన్నారు.యూరియా బస్తాలను అక్రమంగా తరలించిన జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ షాప్ పై సెక్షన్6ఏ కేసు బుక్ చేసి 24 గంటల లోపు పోలవరం జిల్లా కలెక్టర్ సమక్షంలో ఉంచడం



జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి దేవి అన్నారు. స్థానిక రైతులు సీజ్ చేసిన షాప్ నుండి యూరియా బస్తాలను ఎలా తరలిస్తున్నారని,గతంలోఅక్రమంగా తరలించిన బస్తాల పై ఎంక్వయిరీ చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.షాపును సీజ్ చేశారని తెలియక రైతులు ముందస్తుగా వ్యవసాయానికి యూరియా బస్తాలను కొనుగోలు చేస్తున్నారు.అమాయక రైతులను షాపు యజమాని మోసం చేయడం నేరం.రైతుల ట్రాక్టర్లను కార్యాలయాల వద్ద ఉంచడం, రైతులను కార్యాలయం చుట్టూ తిప్పడం సంబంధిత అధికారులకు ఇది న్యాయం కాదు.షాపు యజమానిపై చర్యలు తీసుకొని, రైతులను,వారి ట్రాక్టర్లను వదిలేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## వచ్చేఎన్నికల్లో కాపు సీఎం అభ్యర్థిగా పార్టీలు ప్రకటించాలి



- కాంగ్రెస్ ని గెలిపిస్తే దళిత క్రైస్తవులకు ఎస్ సీ హోదా కల్పిస్తాం
- అయోధ్య రామాలయం దోపిడీ పై సిబిఐ విచారణ జరిపాలి
- మీడియా సమావేశంలో మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 9**
దేశంలో , రాష్ట్రంలో రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల ప్రభావం తగ్గి కాంగ్రెస్ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్లో వచ్చే ఎన్నికల్లో కాపు అభ్యర్థి ని సీఎంగా ప్రకటిస్తామని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. మీడియా సమావేశంలో గురువారం మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాపు వర్గానికి ముఖ్య మంత్రి పదవి దక్కేలా కాంగ్రెస్ కృషి చేస్తుందని ఆయన అన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన సీఎం ఇప్పటివరకు కాలేదన్నారు. అయోధ్య రామాలయ వ్యవహారంలో వేల కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐతో విచారణ జరిపించాలని చింత మోహన్ డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు చేస్తూనే, ఇతరులు విదేశాలకు వెళ్లొద్దని చెప్పడం విరుద్ధ ధోరణిగా ఉందన్నారు. గాజాలో చిన్నారులు సహా వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రపంచ దేశాలు స్పంది స్తుంటే, మోడీ మాత్రం మౌనం పాటించడం సరి కాదని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని సీఎం నారా చంద్రబాబు చెబుతున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఆ స్థాయి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. 19 సంవత్సరాల ముఖ్యమంత్రి పదవీకాలంలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు.న్యాయవ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అందరికీ సమాన న్యాయం జరగాలన్నారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో పోలీసుల వ్యవహార శైలిపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలను సహనంతో స్వీకరించాల్సిన అవసరం ఉందని, పోలీసు వ్యవస్థ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.దళిత క్రైస్తవుల సమస్యను ప్రస్తావిస్తూ, వారికి ఎస్సీ హోదా కల్పించాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత క్రైస్తవులకు న్యాయం చేసేలా రాజ్యాంగ సవరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.2029 ఎన్నికల నాటికి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులు చోటుచేసు కుంటాయని ఆయన అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరుగుతోందని, ఆంధ్రప్ర దేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల ప్రభావం తగ్గి కాంగ్రెస్ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవహారంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలపై సీబీఐతో పాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు చేస్తూనే, ఇతరులు విదేశాలకు వెళ్లొద్దని చెప్పడం విరుద్ధ ధోరణిగా ఉందన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 9;** డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పాలన స్వర్ణ యుగం లాంటిదని పి అంకంపాలెం మాజీ సర్పంచ్ కొరస వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి పీ అంకంపాలెంలో స్వర్గీయ వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేక నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విగ్రహం వద్ద బాణాచంచా నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులకు పుస్తకాలు ,పెన్నులు, కేకులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలకాల బాబు, ఆకుల రవి, మనికే సత్తిబాబు, బొంతు వెంకట్, గ్రామ పెద్దలు ములకాల పెద్ద లక్ష్మయ్య, మూలకాల జగ్గారావు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

